పత్రికా ప్రకటన

విశాఖ ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హాజరు

వీఎంఆర్డీఏ, జీవీఎంసీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

పక్కాగా ఏర్పాట్లు చేయాలని మంత్రి బొత్సా ఆదేశాలు

వీఎంఆర్డీఏ, డిసెంబర్ 24: ఈ నెల 28, 29 తేదీలలో జరగబోయే విశాఖ ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి హాజరు కానున్నారని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా 28 న వీఎంఆర్డీఏ కు సంబంధించిన రూ. 400 కోట్ల రూ. 905 కోట్ల విలువైన జీవీఎంసీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. మంగళవారం వీఎంఆర్డీఏ కార్యాలయం లో వీఎంఆర్డీఏ, జీవీఎంసీ , పోలీసు అధికారులతో ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. 28 సాయంత్రం ముఖ్యమంత్రి విశాఖపట్నం వస్తారని, కైలాసగిరి పై ప్లానిటోరియం , పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన గావిస్తారని తెలిపారు. అనంతరం వై.ఎస్.ఆర్ సెంట్రల్ పార్క్ లో పుష్ప ప్రదర్శన ప్రారంభిస్తారని, తదనంతరం ఆర్.కె.బీచ్ లో విశాఖ ఉత్సవాలు కార్యక్రమం లో పాల్గొంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు ఆలస్యం కాకుండా వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా చేస్తున్న శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లు పక్కగా ఏర్పాట్లు గావించాలని సూచించారు. అదే విధంగా

పోలీసు బందోబస్త్, శాంతి భద్రతలు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పోలీసు శాఖ వారు చేయాలని కమిషనర్ ఆఫ్ పోలీసు ఆర్.కె.మీనా కు సూచించారు. ముగ్గురు కమిషనర్లు సమన్వయం తో ఏర్పాట్లను చేయాలని, అధికారుల మధ్య స్పష్టమైన అవగాహన ఉండాలని అన్నారు.

వి‌ఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ సమావేశానికి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ వి‌ఎంఆర్డిఏ ద్వార సుమారు రూ.400 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనకు అన్నీ ఏర్పాట్లను చేశామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించుతున్నట్లు వివరించారు. వి‌ఎంఆర్డిఏ, జీవీఎంసీ కమిషనర్లు కోటేశ్వర రావు, సృజన వారి ప్రొజెక్టుల వివరాలను, ఏర్పాట్లను వివరించారు. పోలీసు కమిషనర్ బందోబస్త్ వివరాలను, పార్కింగ్ కోసం గుర్తించిన పాయింట్ల గురించి వివరించారు.

ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు గుడివాడ అమర్నాథ్, అదీప్ రాజు, ఉత్తర నియోజక వర్గం వై.సి.పి. సమన్వయకర్త కె.కె.రాజు, వి‌ఎంఆర్డిఏ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

జారీ: పి. ఆర్.ఓ, వి ఏం ఆర్ డి ఏ